సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 305 పేజీలు: 6 బుధవారం 19 -3-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


2లో

# ఏపీ అసెంబ్లీలో జిసిసి కాఫీ స్టాల్ ప్రారంభం



డుంబ్రిగుడ, అస్త్రం ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గిరిజన సహకార సంస్థ గిరిజన సహకార సంస్థ కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అసెంబ్లీ చీఫ్ విప్ జి వీ ఆంజనేయులు, గిరిజన శాఖ మంత్రి కె. సంధ్యారాణి, హోమ్ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌కిడారి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. జిసిసి కాఫీ స్టాల్ ప్రారంభించడం ద్వారా గిరిజన రైతులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పించి, న్యాయమైన ధరలను అందించడమే లక్ష్యం. ఈ స్టాళ్ల ద్వారా గిరిజనులు

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు

త్వరలో వాట్సాప్ ద్వారా టిటిడి సేవలు

నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం

విజిబుల్ గవర్నెన్స్.. ఇన్విజిబుల్ గవర్నమెంట్

వాట్సాప్ గవర్నెన్స్‌పై చర్చలో మంత్రి లోకేశ్

అమరావతి: పాదయాత్రతో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల్నిపూర్తిగా అర్థం చేసుకున్నానని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పౌరసేవలను ఈ సేవగా మార్చి..ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని అన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే.. చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదని, అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని నిర్ణయించామని చెప్పారు.

మిగతా 2లో



# థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

### పోసానికి న్యాయమూర్తి ప్రశ్న

గుంటూరు: థర్డ్ డిగ్రీ ప్రయోగించారా అంటూ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని గుంటూరు కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు..సీఐడీ విచారణపై పోసానిని గుంటూరు కోర్టు జడ్జి ప్రశ్నించారు.. విచారణ సక్రమంగా జరిగిందా? థర్డ్ డిగ్రీ వాడారా? అని ప్రశ్నించగా.. జడ్జి ప్రశ్నలకు సమాధానమిచ్చిన పోసాని.. థర్డ్ డిగ్రీ ఉపయోగించలేదు, లాయర్ల

మిగతా 2లో



# గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

400 మందికి పైగా మృతి

హమాస్ ప్రభుత్వాధినేత కూడా దుర్మరణం

కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపునకు

హమాస్ నిరాకరించడం వల్లే దాడులు

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వెల్లడి

తమకు చెప్పే దాడులు చేశారన్న అమెరికా

బందీలకు మరణ శాసనమన్న హమాస్





# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

### ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ

### రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

న్యూఢిల్లీ: కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని

మిగతా 2లో

# తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

### రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు

బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి

2లో






# ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

2లో

చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం

మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు

సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ

సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

# కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

### ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు

న్యూఢిల్లీ: మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం





# విజయసాయిరెడ్డికి మరో షాక్

### 25న హాజు కావాలని సిఐడి నోటీసులు

విజయవాడ: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోసారి షాక్ తగిలినట్టు అయ్యింది.. మరోమారు విజయసాయి రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు .. ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరు కావాలని సాయిరెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ నెల 10వ తేదీన మాజీ రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేయగా.. మార్చి 12వ తేదీన అంటే.. ఈ నెల 12న సీఐడీ విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ కేసులో విజయ సాయిరెడ్డిపై కేసు నమోదు చేశారు.. అయితే, కాకినాడ పోర్టు వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేసిన విషయం విదితమే.. విక్రాంత్ రెడ్డితో పాటు- విజయ సాయిరెడ్డిపై మంగళగిరి సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కాకినాడ సీ పోర్టు షేర్ల వ్యవహారంలో

ప్రజల అస్త్రం

బుధవారం
19-3-2025

## ఏపీ అసెంబ్లీలో జీసీసీ కాఫీ స్టాల్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేసే కాఫీ నేరుగా వినియోగదారులకు చేరుతుందని, తద్వారా మధ్యవర్తుల దళాళీల ప్రభావం తగ్గి, రైతులకు మంచి లాభం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూగిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి, వారికి న్యాయం జరిగేలా చూడడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని. వారి శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామన్నారు. గిరిజన శాఖ మంత్రి కె. సంధ్యారాణి మాట్లాడుతూ, గిరిజనుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పించడంలో జీసీసీ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని ప్రశంసించారు. జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, గిరిజన రైతుల కష్టానికి తగిన గౌరవం లభించేందుకు, వారి కృషిని ప్రోత్సహించేందుకు ఈ స్టాళ్లు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ లు ఎంఎల్సీ లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో

నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ.

## గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

దేర్ అల్ బలాహ్ (గాజా స్ట్రిప్): పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. గాజా స్ట్రిప్‌పై మంగళవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా దాదాపు 404 మంది ప్రాణాలు కోల్పోయారని, 500 మందికిపైగా గాయపడ్డారని గాజా వైద్య శాఖ అధికారులు వెల్లడించారు. జనవరి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్న తరుణంలో ఇజ్రాయెల్ అనూహ్యంగా ఈ దాడులకు దిగింది. దీంతో ఏడాదిన్నరగా సాగిన యుద్ధం మళ్లీ ప్రజ్వరిల్లే సూచనలు కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఇటలీ, ఖతార్ సహా పలు దేశాలు ఇజ్రాయెల్ దాడులను ఖండించాయి.

**అందుకే దాడులు..**

కాల్పుల విరమణ ఒప్పందాన్ని మార్చాలన్న ఇజ్రాయెల్ డిమాండ్లను హమాస్ తిరస్కరించడంతో ఈ వైమానిక దాడులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇక యుద్ధం కొనసాగే అవకాశం ఉందని వారు చెప్పారు. దాడులు జరపడానికి ముందు ఇజ్రాయెల్ తమను సంప్రదించిందని, ఇందుకు తమ మద్దతు తెలియచేశామని అమెరికా వెల్లడించింది. బీట్ హనౌన్ పట్టణంతో సహా తూర్పు గాజాలోని ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయవలసిందిగా ఇజ్రాయెలీ సైన్యం ఆదేశించింది. ఇక గాజా స్ట్రిప్ మధ్య భాగం నుంచి తన ఆపరేషన్ కొనసాగించడానికి ఇజ్రాయెల్ సన్నాహాలు చేసుకుంటోంది. రెట్టింపు సైనిక బలంతో హమాస్‌ను అంతం చేసేందుకు ఇజ్రాయెల్ కార్యాచరణ చేపడుతుందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం ప్రకటించింది. ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన ఈ దాడితో యుద్ధమేఘాలు అలుముకున్నాయి. ఇప్పటికే వేలాదిమంది పాలస్తీనీయులు యుద్ధంలో మరణించారు. అయితే, ఇప్పటికీ హమాస్ చెరలో బందీలుగా ఉన్న పాతిక మంది ఇజ్రాయెలీ పౌరుల భవితవ్యం ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. మళ్లీ యుద్ధం మొదలుపెట్టాలని నెతన్యాహూ తీసుకున్న నిర్ణయం ఇజ్రాయెలీ బందీలకు మరణ శాసనమని హమాస్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

## కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

సమక్షంలోనే విచారణ జరిగిందని తెలిపారు.. ఇక, గుంటూరు కోర్టులో విచారణ ముగిసిన తర్వాత.. గుంటూరు సబ్ జైల్‌కు పోసాని కృష్ణమురళిని తరలించారు. పోసాని కృష్ణ మురళిని సీఐడీ పోలీసులు ప్రశ్నించారు.. నాలుగు గంటలపాటు- పోసానిని విచారించారు పోలీసులు.. విచారణలో అనేక అంశాలపై పోసాని ప్రశ్నించారు.. అయితే, సమయం సరిపోకపోవడంతో మరోసారి పోలీసుల విచారణకు అడిగే అవకాశం ఉందంటు-న్నారు.. మరోవైపు, పోసాని కృష్ణమురళి పై సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది..

## విజయసాయిరెడ్డికి మరో షాక్

సీపోర్టు ప్రైవేటు- లిమి-టె-డ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు సీఐడీ అధికారులు.. 12వ తేదీన ఉదయం 11 నుంచి దాదాపు 3.30 గంటలపాటు- సాయిరెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు అధికారులు.. కేవీ రావు ఫిర్యాదు మేరకు విక్రాంత్ రెడ్డి, విజయసాయిరెడ్డి, శరత్ చంద్రారెడ్డి, శ్రీధర్, అరబిందో రియాల్టీ ఇన్ఫ్రాపై కేసు నమోదైన విషయం విదితమే.. ఇక, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయిరెడ్డి.. అరబిందో వ్యాపార విషయాల్లో నేనెప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను.. నా కుమార్తెను వారికివ్వడం తప్ప, అరబిందో సంస్థతో నాకు ఆర్థిక సంబంధాలు లేవని చెప్పాను అని.. విక్రాంత్ రెడ్డి గురించి అడిగితే సుబ్బారెడ్డి కుమారుడిగా తెలుసని చెప్పా.. రూ.500 కోట్ల లావాదేవీలకు సంబంధించి విక్రాంత్ రెడ్డే చేశారని, చాలా మంది సాక్షులు చెప్పినట్లు- సీఐడీ అధికారులు నన్ను అడిగారని.. విక్రాంత్ రెడ్డి కలిసే నగదు బదిలీ చేశారా? అని ప్రశ్నించారు.




## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

న్యూఢిల్లీ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

# ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు



ముంబై: నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యాధినేతకు జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుతం ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగాజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది.

# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీ గా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేం దుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవా రం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తు లు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యార ని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్య లను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

మొదటి పేజీ తరువాయి

అందించగలుగుతున్నామని తెలియజేశారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని నారా లోకేష్ పేర్కొన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించు కున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు. కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు. ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు. బటన్ నొక్కితే అన్ని సేవలు అందుబాటులో వచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ సేవలు కూడా అందదుబాటులోకి రావాలని సంకల్పించామని అన్నారు. ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు. ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## కుంభమేళా విజయవంతం సరే.. తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
3
ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 -3-2025

# రాబోయే 3 ఏళ్లలో కనిగిరి రూపురేఖలు మారిపోతాయి

## మంత్రి నారా లోకేష్



కనిగిరి: అస్త్రం ప్రతినిధి : రాబోయే 3 ఏళ్లల్లో కనిగిరి నియోజకవర్గ రూపురేఖలు మారిపోయి అభివృద్ధిపథంలో ముందుంటుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే డా :ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి ప్రాంతంలో 2016లో ట్రిపుల్ ఐటీకి అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోపురోగతి లేకుండా పోయింది. విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్న నారా లోకేష్ దృష్టి సారించి ట్రిపుల్ ఐటీ కనిగిరిలో ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇందుకు గాను సంబంధిత శాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇవ్వడం జరిగిందని. కనిగిరిలో ట్రిపుల్ ఐటీ చేపట్టబోతున్నట్లు అలాగే కనిగిరి నియోజకవర్గంలో రిలయన్స్ బయో గ్యాస్ సిఎంజీ తదితర పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయని. దీంతో ఆ ప్రాంత రూపురేఖలు రాబోయే 3 సంవత్సరాల్లో మారిపోతాయని లోకేష్ తెలియజేశారు.

# వేసవిలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి...

డాక్టర్ ప్రవీణ్ కుమార్



కనిగిరి అస్త్రం ప్రతినిధి: వేసవి నేపథ్యంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల ప్రతీఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు బయట ఎక్కువగా తిరిగే ప్రయత్నం చేయరాదన్నారు.మంగళవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని దేవాంగ నగర్ లోగల ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సమగ్ర శిక్ష,బంగారు బాల్యం కమిటి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం పదకొండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సూర్యకిరణాలు నిటారుగా భూమిపై పడతాయని, ఆ సమయంలో ఎక్కువగా బయట తిరిగితే అతి నీల లోహిత కిరణాలు నేరుగా చర్మంపై పడి చర్మం దెబ్బతీస్తాయని,అంతర్గతంగా కూడా ఈ కిరణాల ప్రభావం ఉంటుందని తెలిపారు.ఉష్ణతాపం ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని వేసవిలో పిల్లలు ఎండదెబ్బ, నీరసం, జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే, తగినంత నీరు తాగడం, మధ్యాహ్న వేళ బయటికి వెళ్లడం తగ్గించడం, తేలికైన ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీవెన, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, షహనాజ్, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# రోడ్డు ఎక్కిన విద్యుత్ మీటర్ రీడర్స్

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం






కందుకూరు అస్త్రం ప్రతినిధి : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కందుకూరు డివిజన్ లో విద్యుత్ శాఖ లో పనిచేసే మీటర్ రీడర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం దగ్గర మంగళవారం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద మోహన్ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్స్ రీడర్స్ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మీటర్ రీడర్స్ కార్యదర్శి కుంచాల సిద్దయ్య మాట్లాడుతూ మేము గత 10 - 15 సంవత్సరాలనుండి విద్యుత్ డిపార్ట్మెంట్లో మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్నాము అయితే ఇప్పుడు మా ఉపాధికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రభుత్వము స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు అని, వాటి వల్ల మాకు ప్రమాదం పొంచి ఉందని స్మార్ట్ మీటర్ కి సిమ్ సిస్టం పెట్టడం వల్ల నెలనెలా ప్రతి ఇంటికి తిరిగి రీడింగు తీసే పనిలేదని వాపోయారు. ఇన్నాళ్లు సంస్థకు సేవలు చేయటంలో వెన్నుముక లాగా ఉన్నామని, నేడు అటువంటి వెన్నుముక విరిగిపోయే పరిస్థితిలో ఉందని వాపోయారు. మా సమస్యను పలుసార్లు ప్రభుత్వం దృష్టికి వినతి పత్రాల ద్వారా తీసుకెళ్లామని, అయినా ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికే కేటగిరి 2 అన్నిటికీ స్మార్ట్ మీటర్లు బిగిచ్చేసారని దీనివల్ల పొమ్మన్నకనే పొగ పెట్టినట్టు మా పరిస్థితి తయారు అయిందని అందువల్ల మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. విద్యుత్ డిపార్ట్మెంట్లో మమ్మల్ని తీసుకోవాలని, నెల శాలరీలు ఇవ్వాలని, ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల ద్వారా మా పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. మా సమస్య పరిష్కారం కానీ ఎడల ఈనెల 20వ తేదీన జిల్లా ఎస్ ఈ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని, 24న కలెక్టర్ కి వినతి పత్రం, 27న సిఎండి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పటికీ మా సమస్య పరిష్కారం కాకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుంచి రీడింగ్ తీయకుండా సమ్మె బాట పడతామని, 4వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. మా సమస్య తీరేంతవరకు విజయవాడలో సమ్మె విరమించేది లేదని అన్నారు. కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బి. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వము తీసుకొచ్చిన స్పాట్ మీటర్ల వల్ల సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ విద్యుత్ డిపార్ట్మెంట్లో సేవలందిస్తూ వచ్చారని, నేడు ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ వల్ల వీళ్ళ బతుకులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది అని అన్నారు. విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యను వెంటనే పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. మాలాద్రి, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు డి.శ్రీను, డివిజన్ కోశాధికారి జే. రాము, రీడర్స్ టి.శివ, మల్లికార్జున, వంశీకృష్ణ, మధు కుమార్, నరేష్, సురేష్, చరణ్ పాల్గొన్నారు.

# ఊబకాయం,అధిక బరువుపై అవగాహన : జీవన్



గుడ్లూరు అస్త్రం ప్రతినిధి: మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరు అధిక బరువు, ఊబకాయంపై అవగాహన కలిగి ఉండాలని జీవనజ్యోతి వెల్ నెస్ క్లబ్ సభ్యులు జీవన్ తెలిపారు.గుడ్లూరు మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం అధిక బరువుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఎక్కువమంది ఊబకాయంతో ఇబ్బందులు పడుతున్నారని తద్వారా అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. సాక్షాత్తు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల అధిక బరువు ఊబకాయంపై ప్రజల్లో అవగాహన పెంచాలని %జూ% పిలుపునివ్వటం మంచి శుభ పరిణామం అన్నారు.అధిక బరువు, ఊబకాయం, ఇతర సమస్యలతో బాధపడేవారు మరిన్ని వివరాలకు 9951328421, 8886027979, ఫోన్ నెంబర్ల లో సంప్రదించి తగిన వివరాలు పొందవచ్చున్నారు.

# తప్పించుకు తిరుగుతున్న ముద్దాయి అరెస్ట్

చోడవరం అస్త్రం ప్రతినిధి : గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని చూడడం పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. చోడవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన గంజాయి కేసు క్రైమ్ నెంబర్ 173/2019 లో ముద్దాయి అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగ్ పుట్టు మండలం జోలపుట పంచాయతీలోని పోలిపుట్టు గ్రామానికి చెందిన గడుతుల. పరశురామ్ పై కేసు నమోదయిందన్నారు. తప్పించుకు తిరుగుతున్న ఇతడిని మంగళవారం చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అదుపులోకి తీసుకొని అరెస్ట్



# సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు ప్రమోషన్ ఛానెల్ కల్పించండి



ఒంగోలు: అస్త్రం ప్రతినిధి: ఒంగోలు ప్రకాశం భవనం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంఘం తరపున ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా కు ఇంజనీర్లు తమ సమస్యలను విన్నవించారు.సచివాలయం లో రిక్రూట్ అయ్యి ఒకటికి 4 డిపార్టుమెంటు పనులు చేస్తున్నప్పటికి ఇప్పటికీ తమకు తగిన ప్రమోషన్ ఛానెల్ లేదని ఆవేదన వ్యక్తపరిచారు.తమతో పాటు రిక్రూట్ అయిన తోటి సచివాలయం ఉద్యోగులు చాలా మందికి ప్రమోషన్ మీద వెళ్తున్నప్పటికి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు కనీసం ప్రమోషన్ ఛానెల్ కూడా లేని దుస్థితి లో ఇంజనీర్లు ఉన్నారని తెలిపారు .సచివాలయంలో అన్ని అభివృద్ధి పనుల తో పాటువివిధ సర్వేలు చేయడం లో ఇంజనీర్లు కీలకం గా వ్యవహరిస్తున్నారని,ఒకే సారి 4 ఇంజినీరింగ్ డిపార్టుమెంటు పనుల చేయాల్సి రావడం తో ఎటు పాలు పోక పని ఒత్తిడి తో సతమతం అవుతున్నమని ఇంజనీర్లు ఆవేదన చెందారు. ఇంజనీర్లను వారి మాతృశాఖలు అయిన పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్, హౌసింగ్, వంటి వివిధ ఇంజినీరింగ్ శాఖలలోకి తమను హేతుబద్ధీకరణ చేసి. తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు .కలెక్టర్ తమీమ్ అన్సారియా , స్పందిస్తూ సచివాలయంలో కీలకం గా ఉన్న మీకు తగిన న్యాయం చేస్తామని , ప్రమోషన్ ఛానెల్ విషయం పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పి వి శివ సూర్య తేజ , జిల్లా నాయకులు రామాంజనేయులు, వెంకట రమేష్ , రాజేష్ పలువురు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
# అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
4
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 19 -3-2025

# నైపుణ్యం శిక్షణ ఉద్యోగానికి శ్రీరామరక్ష

## అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ





మాడుగుల/చోడవరం అస్త్రం ప్రతినిధి : అంతర్జాతీయ వాసవి క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు కాకుండా విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరుద్యోగ యువకులకు శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ ఉద్యోగ పట్టా లెక్కించడం లేదని, చదువులో మార్పులు కొలువులు చూపించడం లేదన్నారు. నైపుణ్యం ఒకటేనని అందుకే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం హెచ్పీసీఎల్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ తో ఒప్పందం గుర్తుంచుకొని నిరుద్యోగ యువత యువకులకు శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించిందన్నారు. 18 నుంచి 27 సంవత్సరాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు డిగ్రీ డిప్లమో ఇంటర్ ఐటిఐ అర్హత గల వారికి ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్, సోలార్ పివి ఇన్సిరేషన్, ఇండస్ట్రియల్ వెల్డర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషన్, పైపు ఫిల్టర్ వంటి వాటిల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించమన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించి శిక్షణ అనంతరం నూరు శాతం ప్లేస్మెంట్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రామకృష్ణ తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులలో గల నిరుద్యోగ యువతీ యువకులు స ద్వి ని యో గ ప ర చు కో వా ల ని కోరారు. మరిన్ని వివరాలకు దర్శి శ్రీనివాస్ గుప్తా సెల్ నెంబర్ 9848 1 22242 లో సంప్రదించాలన్నారు. కాగా రానున్న రోజుల్లో వాషింగ్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించినట్టు ఆయన చెప్పారు



# సభ్యత్వ నమోదు పెంచాలి

కొండపి అస్త్రం ప్రతినిధి : గ్రంధాలయానికి వచ్చే పాఠకుల సభ్యత్వ నమోదు పెంచాలని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గ్రంథపాలకుడు సత్యనారాయణ కు సూచించారు. ఆమె మంగళవారం కొండేపి శాఖా గ్రంధాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి పాఠకులు లతో మాట్లా డారు.గ్రంధాలయ సభ్యత్వ నమోదు పెంచాలని, పాఠకుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాల సెస్ బకాయిలు సంబంధిత అధికారులను కలిసి వసూలు చేయుటకు ప్రయత్నించమన్నారు. అనంతరం ఎంపీడీవో రామాంజనేయులు గారిని ఈ ఓ ఆర్ డి గారిని కలిసి డిమాండ్ లో కలెక్షన్ అయిన వాటిలో గ్రంధాలయ సెస్సు కు జమ చేయాలని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించారు. సత్యనారాయణ గ్రంథపాలకులు పాల్గొన్నారు

# పైప్ లైన్ మరమ్మతులు చేపట్టండి



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు పైప్ లైన్ లీకై త్రాగునీరు వృధాగా పోతున్న స్పందించకపోవడం విచారకరం.మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం సచివాలయ సమీపంలో రహదారి చెంతనే పది రోజుల క్రితం త్రాగునీటి పైప్లైన్ రంధ్రం పడి నీరు లీకై వృధాగా పోతుంది. విషయాన్ని స్థానికులు, పాత్రికేయులు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పైప్లైన్ మరమ్మతులు చేపట్టి నీరు వృధాగా పోకుండా చర్యలు చేపడతామని తెలిపినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో పైప్ లైన్ నుండి నీరు నిత్యం వృధాగా పోతూ మురికిని తలపిస్తోంది. నిత్యం అధికారులు సంచరించే మండల కేంద్రంలోని పరిస్థితే ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో సమస్యలపై అధికారులు ఎంత మేర స్పందిస్తారో అద్దం పడుతుందని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి తక్షణమే పైప్ లైన్ మరమ్మతులు చేపట్టి త్రాగునీరు వృధాగా పోకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# చెరుకు తరలింపుపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

గోవాడ ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడుకు జెసి ఆదేశాలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : రైతుల నుంచి చెరుకు తరలింపులో జాప్యం లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని గోవాడ చక్కెర కర్మాగారం ఎండీ సన్యాసినాయుడ్ని సంయుక్త కలెక్టరు జాహ్నవిఆదేశించారు. గిట్టుబాటు ధరలేదంటూ రైతు నిప్పు పెట్టిన కె.కోటపాడు మండలం మేడిచర్ల రెవెన్యూ పరిధిలోని చెరకుతోటను ఆమె మంగళవారం సాయంత్రం పరిశీలించారు. బాధిత రైతు రొంగలి వెంకటరావుతో ఆమె మాట్లాడారు. పండించిన చెరకు పంటకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని, ఒక వేళ పంటను కూలీలతో నరికించి ఫ్యాక్టరీకి పంపించినా అదనపు ఖర్చు తప్ప ప్రయోజనం లేదని భావించి చెరకు పంటకు నిప్పటించాల్సి వచ్చిందని బాధిత రైతు సంయుక్త కలెక్టర్లకు తన గోడు చెప్పుకున్నాడు. తనలాగా చాలా మంది రైతులు ఆవేదనతో ఉన్నారని, వారికైనా న్యాయం చెయ్యాలని కోరాడు. రైతు ఆవేదనను విన్న ఆమె అక్కడే ఉన్న ఫ్యాక్టరీ ఎండీ సన్యాసినాయుడుతో మాట్లాడారు. చెరకు రైతులకు ఎటువంటి సమస్య రాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఎండీని సంయుక్త కలెక్టరు జాహ్నవి ఆదేశించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ, సర్పంచ్ ఆర్ వెంకటరావు (నీలిమ ) తో పాటు ఎస్. కిరణ్ కుమార్, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలకు చెందిన రెవెన్యూ ఉద్యోగులున్నారు.

# జనసేన పార్టీని ముందుండి నడిపించిన సూర్యచంద్ర



నాతవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: జనసేన పార్టీ బలోపేతంకు అహర్నిశలు కృషి చేసి,ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర. పార్టీకి నర్సీపట్నం నియోజకవర్గంలో మంచి ఊపు తెప్పించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో నడిపించడంలో సూర్యచంద్ర కృషి ఎనలేనిది. సభ్యత్వ నమోదు కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో ప్రతీ సమస్యపై సూర్యచంద్ర తన గళాన్ని వినిపించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగొడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఆయనకే దక్కింది. రోడ్ల సమస్యలపై ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహారదీక్ష చేపట్టారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ అన్ని కార్యక్రమాలను ఇప్పటి వరకు విజయవంతం చేస్తూనే ఉన్నారు. అప్పటి అధికార వైసీపీ నాయకులు సూర్యచంద్రపై కేసులు పెట్టిన సందర్భాలు లేకపోలేదు. అయినా అనేవి లెక్క చేయకుండా వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తుతూనే వచ్చారు. కరోనా సమయంలో ఎంతో మందిని అదుకున్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన పార్టీ కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో ఒంటిచేత్తో నడిపిన జనసైనికుడు సూర్యచంద్ర అని చెప్పక తప్పదు. ఇదిలా ఉండగా ప్రస్తుతం సూర్యచంద్రపై అదే పార్టీకి చెందిన వారు వైసీపీతో జతకట్టి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయాలన్నింటికి పార్టీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తుందని జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు అంటున్నారు. ఏదిఏమైనప్పటికీ సూర్యచంద్ర పార్టీ బలోపేతంకు చేసిన కృషి, పోరాటాలను పట్టుదలతో నడిపిన తీరుతో ఆయన ప్రజలకు ఎంతో చేరువయ్యారు. ఇది జీర్ణించుకోలేకే పార్టీలో కొంత మంది కుట్ర రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అంటున్నారు. ఏదిఏమైనప్పటికీ సూర్యచంద్ర చేసిన మంచి పనులు, ఆయన వల్ల పార్టీకి కలిగిన లాభాలను జనసైనికులు ఎప్పటికీ మరువరు. పార్టీని ఒంటిచేత్తో నడిపిన సూర్యచంద్ర పనితీరు ప్రశంసనీయమని, అలాంటి ఆయనపై నిందలు వేయడం సరికాదనేది ప్రజల అభిప్రాయం. నియోజకవర్గంలో జనసేన పార్టీలో ఎంతో మేధో శక్తివంతమైన నాయకుడిగా సూర్యచంద్ర మంచి గుర్తింపు పొందారు.



# ప్రధాన రహదారి మరమ్మత్తులు

## రాకపోకలకు అంతరాయం

## ప్రజల సహకరించాలంటున్న సర్పంచ్

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి : గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కర్రీ ముక్కిపుట్టు పంచాయితీ రాకాసి రాయి గ్రామ సమీపంలో కల్వర్టు కూలిపోవడంతో అధికారులు స్పందించి కొంతమేర నిధులను విడుదల చేయడంతో రాకాసిరాయి కల్వర్టు పనులు ప్రారంభించి రాకపోకలకు అంతరాయం లేకుండా కల్వర్టు నిర్మాణం చేపట్టారు.అయితే కల్వర్టుపైన సిసి రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎట్టకేలకు మంగళవారం నుండి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గల్లెల పూల్ మోతి విలేకరులతో మాట్లాడుతూరాకాసిరాయి గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణం చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందుల దృశ్య మంగళవారం నుండి కల్వర్టు పైన సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించి అటుగా వెళ్లే వాహనాలు రెండు మూడు రోజుల వరకు నిలుపుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయమై ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికుమార్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పొలిటికల్, సోషల్ సర్వీస్ విభాగంలో గోవిందరావు కు డాక్టరేట్



కె.కోటపాడు,అస్త్రం ప్రతినిది: పొలిటికల్, సోషల్ సర్వీస్ రంగంలో గత మూడు దశాబ్దాలుగా అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు రక్త దానం శిబిరాలు మెడికల్ క్యాంపులు ఐ క్యాంపులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు లగుడు ఫౌండేషన్,లగుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా నేపథ్యం, ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, కమ్యూనిటీ ఉద్యమాలు ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రాంతీయ ఉద్యమాలు నేపథ్యంలో జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు ఈ నెల 23న పాండిచ్చేరిలో జరిగే స్నాతకోత్సవంలో ప్రొఫెసర్ ,మేధావులు, ప్రముఖులు, చేతులతో ప్రదానం చేయడం జరుగుతుందని.ఇప్పటికే అనేక పలుమార్లు డాక్టర్ లగుడు గోవిందరావు కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగిందని, ఇటీవల డిల్లీ యూనివర్సిటీ లో సోషల్ సర్వీస్ విభాగంలో సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు, వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రోటెక్షన్ కమీషన్ న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేయగా నేడు పాండిచ్చేరిలో జరిగే స్నాతకోత్సవంలో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని దీనితో ఏడువ గౌరవ డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందనిడాక్టర్ లగుడు గోవిందరావు తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 19-3-2025




# స్వచ్ఛ జలమా.... కాలకూట విషమా!!!!???

## పొంచి ఉన్న ప్రమాదం స్పందించకుంటే అనారోగ్యాల పాలు!!?

## ఇంటింటి కుళాయిలు సరే.. స్వచ్ఛమైన నీరు సరఫరా జరుగుతుందా??

## ట్యాంకులు నిర్మించారు నీటిని పరీక్షించారా???






అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరికి తాగునీరు అందించాలని జల్జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. సరఫరా జరుగుతున్నది స్వచ్ఛమైన జలమా... లేక కాలకూట విషమా అన్న ధోరణిలో ప్రస్తుతం సమస్య నెలకొంది. ట్యాంకులు నిర్మించారు బోర్లు ఏర్పాటు చేశారు నీటిని సరఫరా చేస్తున్నారు ఇంతవరకు బాగానే ఉంది. కానీ సరఫరా జరుగుతున్నది స్వచ్ఛమైన నీరా లేక కలుషితమైన నీరా అన్నది అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల కలుషితమైన నీరు ఎదెచ్ఛగా సరఫరా జరుగుతుందని ఆరోపణలు లేకపోలేదు. ఈ నీరు వినియోగించినట్లయితే అనేక రకాల రోగాల బారిన పడే ప్రమాదం లేకపోలేదు. నీటి నాణ్యత ప్రమాణాల ప్రకారం నీటిని సరఫరా చేయాల్సి ఉంది.అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని చీడికాడ మండల కేంద్రంలో నూతనంగా రెండు మంచి నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. బీసీ కాలనీ (వెలుగు కార్యాలయం ఎదుట) నిర్మించిన మంచినీటి ట్యాంకు ద్వారా సరఫరా జరుగుతున్న నీరు పరీక్షించి చూడగా 528 టీడీఎస్ చూపిస్తుంది, చీడికాడ ప్రధాన అంగన్వాడి కేంద్రం సమీపానగల మంచినీటి పథకం నీటిని పరీక్షించగా 512 టీడీఎస్ చూపిస్తుంది, ఎమ్మార్వో ఆఫీసు పక్కనగల గోపి నగర్ కాలనీలో నిర్మించిన మంచినీటి పథకం ద్వారా సరఫరా జరిగే నీటిని పరీక్షించగా 810 టిడిఎస్ చూపిస్తుంది. వాస్తవంగా తాగునీరు 250-300 టిడిఎస్ మధ్యలో ఉంటే స్వచ్ఛమైన తాగునీరుగా వినియోగించవచ్చు, 300 నుండి 500 లోపు టీడీఎస్ ఉన్ననీరు తప్పని పరిస్థితుల్లో వినియోగించవచ్చని నీటి పరీక్ష నిపుణులు తెలుపుతున్నారు. టిడిఎస్ అధికంగా ఉన్న నీటిని తాగితే అనారోగ్యాల పాలై ఆస్పత్రిలో చేరే అవకాశాలు లేకపోలేదు. ఇటువంటి నీటిని అధికారులు ఏ విధంగా సరఫరా చేస్తున్నారో అంత చిక్కడం లేదు. ప్రజారోగ్యం ఎలా పోతే మాకేంటి మేము నీరు సరఫరా చేస్తున్నామా లేదా అనే భావనలో ఉన్నారా, లేక ప్రజా సంక్షేమం మాకెందుకు అనే ధోరణిలో విధులు నిర్వహిస్తున్నారా అన్నది అంత చిక్కడం లేదు. వాస్తవంగా ప్రకృతిలో సహజంగా లభించే ఏ నీటికైతే పీహెచ్ విలువ 6.5- 7.5 మధ్యలో ఉంటుందో దానిని సాధారణ నీరు లేదా నార్మల్ వాటర్ అంటారు. సాధారణంగా ఈ నీటికి రంగు, రుచి ఉండవు. దీనిని తాగేందుకు ఉపయోగించవచ్చు.ఇందులో సోడియం,పొటాషియం,కాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ ఉంటాయి. ఇందులో మనిషి శరీరానికి కావలసిన దానికంటే తక్కువగానో, ఎక్కువగానో మినరల్స్ ఉంటాయి. ఈ నీటిని తాగితే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.నాణ్యమైన నీటి విషయంలో వినిపించే మరో పదం టీడీఎస్. నాణ్యమైన తాగునీటిలో ఆర్గానిక్ సాల్ట్స్, కాల్షియం, పోటాషియం, మెగ్నీషియం, సోడియం, బైకార్బనైట్స్, క్లోరైడ్స్, సల్ఫేట్స్ అలాగే కొద్ది మొత్తంలో కర్బన పదార్థాలు కరిగి ఉంటాయి.వీటితో పాటు, కాడ్మియం, లెడ్, నికెల్ వంటి లోహాలు కూడా చాలా తక్కువ మోతాదులో కరిగి ఉంటాయి. ఇలా నీటిలో కరిగి ఉన్న ఈ పదార్థాల మొత్తాన్నే టోటల్ డిసాల్వ్ సాలిడ్స్ అంటారు. ఇది ఒక లీటరు నీటిలో 500 ఎంజి/ఎల్ మించకూడదు. అలాగే 100 ఎంజి./ఎల్ తగ్గకూడదని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్ణయించింది.మనం తాగే నీటిలో టీడీఎస్ 100 కంటే తక్కువ ఉంటే అవసరమైన మినరల్స్ లేనట్లే. అలాగే 500 కంటే ఎక్కువ టీడీఎస్ ఉంటే ఆ నీరును హార్డ్ వాటర్ (కఠిన జలం) అంటారు. ఈ రెండూ తాగడానికి పని చేయవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటిని తాగాలంటే దాని టీడీఎస్ 100 నుంచి 500 మధ్య ఉండాలి. మనం తాగే నీటిలో టీడీఎస్ ఎంతుందో తెలుసుకునేందుకు మార్కెట్లో టీడీఎస్ మీటర్లు దొరుకుతాయి."నీటి నాణ్యతను నిర్ధారించే పరీక్షలు 60 వరకు ఉన్నాయి. ఇందులో రసాయన పరీక్షలతో పాటు మైక్రో బయాలజీ పరీక్షలు ఉన్నాయి. పీహెచ్, టీడీఎస్, టోటల్ అల్కాలినిటి, హార్డ్నస్, మెటల్స్ వంటివి రసాయన పరీక్షల ద్వారా నిర్ణయిస్తే నీటిలో ఉండే బ్యాక్టీరియా, ఫంగస్, పెస్టిసైడ్ అవశేషాల కోసం టోటల్ కోలిఫాం, ఈ కోలిఫాం వంటి మైక్రో బయోలజీ పరీక్షలుచేస్తారు.పరీక్షల్లో ప్రధానమైనవి చూసుకుంటే, పీహెచ్ 6.5 నుంచి 7.5 ఉండవచ్చు. అలాగే బై కార్బోనైట్స్ 200ఎమ్ జి/ఎల్, కాల్షియం 75ఎమ్ జి/ఎల్, మెగ్నీషియం 30ఎమ్ జి/ఎల్, నైట్రేట్ 45ఎమ్ జి /ఎల్, టోటల్ ఆర్సెనిక్ 0.01ఎమ్ జి/ఎల్, కాపర్ 0.05ఎమ్ జి /ఎల్, క్లోరైడ్స్ 250ఎమ్ జి/ఎల్ సల్ఫేట్ 200ఎమ్ జి./ఎల్, ఫ్లోరైడ్ 1ఎంజీ/ఎల్, ఐరన్ 0.3ఎంజీ/ఎల్, మెర్క్యూరీ 0.01ఎంజీ/ఎల్, జింక్ 5ఎంజీ/ఎల్ వరకు ఉండాలి.

## ఈనెల24న కించుమండ సంత ఆశీలు వేలం పాట.

### సర్కారి వారి పాట, 2లక్షల15 వేలు

### వేలం పాట నమోదు రుసుము 2 వేలు

### పంచాయతీ కార్యదర్శి, విజయ్.




దుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి: మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో బుధవారం నాడు జరిగే వారపు సంత వేలం పాట ఈనెల 24 నా సోమవారం పంచాయతీ సర్పంచ్ హరిబారికి చెల్లమ్మ ఆధ్వర్యంలో కించుమండ గ్రామ పంచాయతీ భవనం నందు నిర్వహించడం జరుగుతుందని.ఆ పంచాయితీ సచివాలయ కార్యదర్శి విజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలం పాట వారపు వసూలు నిమిత్తం జరుగుతుందని వసూలు చేసిన సొమ్ము వారపు సంత పరిశుభ్రత కు, వీధి దీపాలకు మంచినీటి సమస్యను పరిష్కరించడానికి గ్రామపంచాయతీ పరిధిలో ఈ సొమ్మును ఉపయోగించడం జరుగుతుందన్నారు.సంత ఆశీలు వేలంపాట సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.ఈ వేలంపాట పంచాయతీ, వారి ఆధీనంలో నిర్వహించడం జరుగుతుందని. పంచాయతీ వారి పాట 2,15,000 వేల తో మొదలవుతుందని, ఆశక్తి ఉన్న పంచాయతీ పరిధి వారు 2 వేల రూపాయు లు పీజు చెల్లించి పాటలో పాల్గొనవచ్చునారు.వేలం పాటదారులు గ్రామ పంచాయతీ లో ఎటువంటి బకాయి ఉండరాదని. అటువంటి వారు అన హర్హులు గా ప్రకటించబడతారని.పాట దక్కించుకొన్న వారు 10 రూపాయుల స్టాంప్ పేపర్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని.గెలిచిన వారి 2 వేల రూపాయు లు మినహించి మిగిలిన పోటీదారుల 2 వేల రూపాయు లు తిరిగి చెల్లించబడుతుందన్నారు.

## పీఎం జన్ మన్ ఇల్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయులు పెంచాలి

### వర్కుగుమ్మిలో సీసీ రోడ్డు నిర్మించాలి.

### సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో మండల కార్యదర్శి కొర్రా.త్రినాథ్, ఎంఎం శ్రీను



ముంచింగి పుట్టు ఆస్త్రం ప్రతినిధి : గిరిజన గ్రామాల్లో గిరిజనులకు మంజూరు చేస్తున్న పీఎం జన్మన్ ఇలా నిర్మాణానికి ప్రజలకు రూపాయలు నిధులు కేటాయించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొర్రా.త్రినాథ్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు గత వారం రోజులుగా ప్రజా చైతన్య యాత్రలో నిర్వహించడం జరుగుతుందని. అందులో భాగంగా మంగళవారం వర్కుగుమ్మి సందర్శించడం జరిగిందన్నారు.పీఎం జన్ మన్ ద్వారా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం చేయాలని,గ్రామంలో సీసీ రోడ్డు లేక వర్ష కాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు,అందుకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు, అలాగే రాష్ట్రంలో కూటమి (డబ్బల్)ఇంజన్ ప్రభుత్వం ఉన్న సూపర్ శిక్స్ అమలు చేయలేదని,కొత్తగా వృదవ్య,వితంతువు పింఛను,రేషన్ కార్డులు ఇవ్వలేదు,కొత్తగా ఎడ్డింగ్ లేదు,మార్పులు చేర్పులు లేదు,దానితో చాలా ఇబ్బందులు పడుతున్నారు,అలాగే లింటల్ లెవెల్ లో ఉన్న ఇల్లులకు రెండోవ బిల్లులు విడుదల చేయాలీ,ఉపాధి హామీ పథకం సం:250 రోజులు పని దినాలు, రోజుకి 600 రూ,కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని సచివాలయం స్థాయిలో వినతులు ఇవ్వడం జరుగుతుందని,అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు,ఇందులో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను,గ్రామస్థులు రాజారావు,భాస్కర్ రావు,కామేష్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక లక్ష్మి గణపతి హోమం



చోడవరం అస్త్రం ప్రతినిధి : రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో ఫాల్గుణ బహుళ చవితి సందర్భంగా మంగళవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖులు విద్యార్థులు చే సామూహికంగా లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు.ఫాల్గుణ మాసం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సందర్భంగా సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ వేద పండితులు ధవళ ప్రసాద్, స్వయంభు శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్),సంగీస విగ్నేష్, మహేష్,ఆలయకార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల్లో దాహం కేకలు

### మంచి నీటి కోసం తిప్పలు

### స్పందించకపోతే ఖాళీ బిందెలతో ఆందోళన జిల్లా పరిషత్ వద్ద ఖాళీ బిందెలతో ధర్నా



చోడవరం, అస్త్రం ప్రతినిధి : వేసవి ఆరంభం కావడంతో గిరిజన గ్రామాల్లో దాహం కేకలు, హాహాకారాలు తప్పడం లేదు.గుక్కెడు మంచి నీటి కోసం నరకం చూస్తున్నారు. పీవీటీజీ కొందు తెగ గిరిజన వాసులు తాగునీటి కోసం సుదూరాలకు వెళ్ళాల్సి వస్తోంది. అనకాపల్లి జిల్లా రోలుగుంట రావికమతం మాడుగుల మండలాల్లో కొండ శిఖర గ్రామాలైన ఆర్ల పంచాయతీ, పెద్దగరువు తదితర ప్రాంతాల్లో12కుటుంబాల్లో 70మంది జనాభా ఉంటున్నారు.రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామాల్లో జీలుగులోవ, సోంపురం, బంధ ప్రాంతంలో మరో 13పీవీటీజీ కుటుంబాల్లో 60మంది జనాభా ఉంటున్నారు. జీ మాడుగుల మండలం అవురు వాడ పంచాయతీ పరిధిలో మరో 6పీవీటీజీ కుటుంబాలున్నాయి. ఇవన్నీ కొండ శిఖర ప్రాంతాల్లో ఉన్నవే. తమకు జల్ జీవన్ మిషన్ ద్వారా అందాల్సిన మంచి నీటి సౌకర్యం లేదని, కొండ శిఖర గ్రామాల్లోని ఊట గడ్డలు సైతం మండే ఎండలకు అడుగంటిపోతున్నాయి. వాస్తవానికి ఈ నీటిని తాగడం వల్ల గిరిజనులు తరచూ అనారోగ్యానికి గురి కావాల్సి వస్తోంది. జ్వరం వచ్చినా, జబ్బు చేసినా డోలీ కట్టుకునే సుమారు 8కి.మీ దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి తమకు వెంటనే మంచి నీటి సమస్య పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు. ఫలితం లేకపోతే జెడ్పీ సమావేశాల సమయంలో ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తామని కొందు ఆదివాసీలు కొర్ర గౌరీ, కిలో రుక్మ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఈకేవైసీ చేయించుకోపోతే రేషన్ కట్

చోడవరం అస్త్రం ప్రతినిధి : రేషన్ కార్డు ఉన్నవారందరూ ఈ నెలాఖరు లోగా ఈకేవైసీ చేయించుకోకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుంచి రేషన్ నిలుపుచేయడం జరుగుతుందని చోడవరం తహసిల్దార్ ఈ రామారావు స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ఐదేళ్లు పైబడి 60 సంవత్సరాలు లోపు వయసు గల వారందరూ మీకు సంబంధించిన రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఆధార్ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ప్రతి కార్డు ఈకేవైసీ చేయించుకోవాలని చెప్పారు. ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తే ఏప్రిల్ 1 నుండి రేషన్ నిలిపివేయడం జరుగుతదన్నారు.

# మహిళను ముక్కలు చేసిన దుండగులు..?

**స్పందించిన అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్**

**8 దర్యాప్తు బృందాల ఏర్పాటు**

**జిల్లా అధికారులతో బయ్యవరం బ్రిడ్జ్ వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన ప్రదేశం పరిశీలన**

**అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జి క్రింద గుర్తుతెలియని మహిళా శరీర భాగాలు లభ్యమయ్యాయి. ఈ ఘోరమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి కేసును నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.**





కశింకోట/బయ్యవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : ప్రాథమిక విచారణలో భాగంగా, గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీరా భాగాలయిన, నడుము క్రింద భాగం (రెండు కాళ్లు) ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టి పడేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ శరీర బాగాలు లభ్యమైన ప్రదేశాన్ని సందర్శించి , ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు.అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని, ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు సెల్ నెంబర్ 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకుతెలియజేయాలన్నారు.ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితులు గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

**ముఖ్య గమనిక:** దయచేసి మీ పరిసరాల్లో ఈ కేసుకు సంబంధించి ఏవిధమైన సమాచారం గాని, అదృశ్యమైన మహిళ వివరాలు గాని తెలిసిన వారు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం తెలియచేయాలన్నారు.మహిళ మృత దేహం వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటాయన్నారు. శరీర భాగాలపై ఉన్న గుర్తులు:

కుడి తొడపై 1.5 అంగుళాల నల్ల మచ్చ, వెండి తొడుగులు, తెలుపు ఛాయ కలిగిన మహిళ, కుడి చేతి మణికట్టుపై టాటూ, 4 బంగారు రంగు గాజులు ఉన్నాయన్నారు.అనంతరం ఇంచార్జ్ ఎస్పీ ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా ఇన్చార్జి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, కోటేశ్వరరావు, పైడుపునాయుడు, అప్పలరాజు, అప్పలనాయుడు అధికారులు పాల్గొన్నారు.



# చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు కొరకు పాడేరు తరలింపు

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం బల్లు గూడ గ్రామంలో పది రోజుల వ్యవధిలో ముగ్గురు చిన్నారుల మృతి చెందారని మూడు రోజుల క్రితం వచ్చిన వార్త కథనాలకు వైద్యశాఖ స్పందిస్తూ శనివారం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా రూడ కోట వైద్యాధికారులు కిషోర్, సత్యారావు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొని గడపగడపకు తిరిగి చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి వైద్య సేవలు అందించారు. అయితే అదే రోజు ఏడుగురు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు కొరకు ముంచంగి పుట్టు సిహెచ్సికి తరలించి రెండు రోజులు వైద్య సేవలు అందించి చిన్నారులు కోలుకోవడంతో మరల గ్రామానికి చేర్చారు. అయితే మంగళవారం ఎంపీడీవో సత్యనారాయణ వైద్య సిబ్బంది,గ్రామానికి చేరుకొని గ్రామంలో ఉన్న మరి కొంతమంది చిన్నారులుకు ముంచంగిపుట్టు సిహెచ్ సి కి తరలించారు, చిన్నారులకు స్థానిక తహసీల్దార్ నర్సమ్మ సిహెచ్ కి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముంచంగి పుట్టు సిహెచ్ సి నుండి నుండి 14 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవల కొరకు రెండు అంబులెన్స్ ల మీద పాడేరు తరలించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ చిన్నారులను పరామర్శించి ఆయన మాట్లాడారు.. 14 మంది చిన్నారులను రెండు అంబులెన్స్ మీద పాడేరు తరలించడం జరిగిందని, తక్షణమే బళ్ళుగూడ గ్రామ చిన్నారులను పాడేరులో మెరుగైన వైద్య సేవలు అందించి కోలుకున్న తర్వాత తిరిగి గ్రామానికి సురక్షితంగా చేర్చాలని అన్నారు. అయితే గ్రామంలో ఇంత మంది చిన్నారులు అనారోగ్యానికి గల కారణాలను వైద్యశాఖ తేల్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ తో పాటు, వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తుల ఆక్రోసం కాఫీ తోటలు దగ్ధం!

కాలి బూడిదైనా పది ఎకరాల కాపీ తోట.

కన్నీరు పెట్టుకున్న కాపీ రైతులు.

ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు.



దుంబ్రిగుడ అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రం తూటంగి పంచాయతీ, లాసేరు గ్రామ కాపీ తోట రైతు వంతల భువనేశ్వర్ రావుకు మూడు ఎకరాల కాపీ తోటను ఎవరూ తెలియని దుండగులు తమ ఆక్రోసంతో నిప్పు పెట్టారు. దీంతో తోటలు అగ్నికి అవుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రైతు భువనేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకొని కాలి బూడిదైనా కాపీ మొక్కలను చూసి లబో దిబో మంటూ గుండెలు బాదుకుని కన్నీరు పెట్టుకొన్నాడు. సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా, దుంబ్రిగుడ మండలం, తూటాంగి పంచాయితీ లాసేరు గ్రామానికి చెందిన వంతల భువనేశ్వర్ కి మూడు ఎకరాల కాఫీ తోట ఉంది తనతో పాటు ఇంకో మూడు కుటుంబాల కూడ అదేప్రాంతంలో సుమారుగా 10 ఎకరాల కాఫీ తోట కలిగి ఉన్నారు.అతనితో పాటు మిగిలిన మూడు కుటుంబాల కాపీ తోటలు కూడా కాళీ బూడిదయ్యాయి .ఈ సందర్భంగా వంతల భువనేశ్వర్ రావు మాట్లాడుతూ మేము ఎన్నో సంవత్సరలు కష్టపడి కొండమీద సిల్వర్ మొక్కలను వేసి వాటి నీడలో కాపీ మిరియాలను పంట సాగు కు ఎంతో శ్రమ పడి పంట దిగుబడి రావటానికి ఎంతో కష్టబడ్డం మాకు మా తల్లిదండ్రులు ఆస్తిగా అప్పగించిన కాపీ తోట కాలిపోవడంతోఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని,మాకు ఎటువంటి భూములు లేవు మా కాఫీ తోటే మాకు ఆర్థిక వనరులు వీటితోనే మా పిల్లల చదువులకు మా కుటుంబ జీవనాధారం కొనసాగిస్తున్నాము .అలాంటి జీవనాధారమైన కాపీ తోట కాలిపోవటంతో మా కుటుంబల పరిస్థితి మా పిల్లల పరిస్థితి ఏంటి మాకు దిక్కు ఎవరు ప్రభుత్వము (కలెక్టర్, పి ఓ,)మాకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నామని ప్రభుత్వాధికారుల స్పందించి తమకు సహకారం అందించకపోతే ఆత్మహత్యే శరణ్యంగాభావిస్తున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.

# మద్దతు ధర లేక తోటకు నిప్పంటించిన చెరకు రైతు





దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలం కోత్తపెంట గ్రామంలో రొంగలి వెంకటరావు అనే రైతు మంగళవారం చెరుకు తోటకు నిప్పు అంటించుకున్నారు. చెరుకుపంటకు మద్దతు ధర లేదని, గోవాడ షుగర్ ప్యాక్టరీ క్రేషింగ్ సక్రమంగా లేదని మనస్తాపం చెంది ఈ పని చేసినట్లు రైతు చెప్పుకోచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న అక్కడి చేరుకోని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గానుగాట తరచు ఆగి పోవడంతో ఇటు రైతులు, అటు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు రాష్ట్రం లోనే సహకార రంగంలో నడుస్తున్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాలు ఆదుకోక పోడంతో ఫ్యాక్టరీ భవిష్యత్తే ప్రశ్నార్ధకంగా మారిందన్నారు! ఈప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ లేకపోతే సుమారు 11 మండలాల్లో చేరుకు పంటకు ప్రత్యన్నమయం లేక రైతులు, కార్మికులు రోడ్డున పడతారని తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న ఈ ఫ్యాక్టరీని కాపాడడం లో ప్రభుత్వం,బాధ్యత.కాని

పాలక వర్గాలు పట్టీ పట్ట నట్లు వ్యహరిస్తు న్నాయని తెలిపారు గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రక్షించుకోవడం కోసం ప్రజలే నడుం బిగించాలని పండించిన పంట రైతులకు కన్నతల్లి లాంటిదని ఇటువంటి పనులు చేయవద్దని తెలిపారు, రైతులు, కార్మికులు కోట్లాది రూపాయల బకాయిలన్ని వెంటనే చెల్లించాలని, ఫ్యాక్టరీకి తక్షణ సాయం 35 కోట్లు, పూర్తి ఆధునీకరణకు 350 కోట్లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేసారు,గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రాష్ట్రం లోనే మంచి ఫ్యాక్టరీగా ఎన్నో అవార్డులు అందుకున్నదని తెలిపారు.ఫ్యాక్టరీ పరిధిలో 32 వేల ఎకరాల చెరుకు సాగుతో 23,000 సభ్య రైతులు సంవత్సరానికి 5 లక్షల టన్నులు, రోజుకి 4500 టన్నులకు పైగా క్రషింగ్ సామర్థ్యం కలిగి ఉండే దని తెలిపారు రైతులకు విత్తనం, ఎరువులు, పంచదార సబ్సిడీ ఇచ్చేదని.అలాంటి షుగర్ ఫ్యాక్టరీ పాలకుల వైఫల్యం వల్ల నేడు లక్ష టన్నుల క్రషింగ్ కు పడి పోయింది.తెలిపారు వచ్చే ఏడాది ఇది కూడా ఉండే పరిస్థితి లేదన్నారు క్రషింగ్ ప్రారంభ మైన ఈ రెండు నెల ల్లోనే 35 సార్లు క్రషింగ్ ఆగిపోయిందన్నారు దీనివలన ఫ్యాక్టరీకి,రైతులకు మరింత నష్టం వస్తున్నది.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ ఫ్యాక్టరీని ఆధునీ కరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు అనకాపల్లి ఎం,పీ.సిఎం.రమేష్ కేంద్ర ప్రభుత్వం నుండి 200 కోట్లు తెస్తానని హామీ ఇచ్చారని తెలిపారు ప్రధాని మోడీ వద్ద ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటున్న ఎంపీ.ఫ్యాక్టరీ కోసం ఎందుకు మోడీని అడగడం లేదు? ప్రైవేట్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పదేపదే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న ఎం.పీ. రైతులు, కార్మికుల కష్టంతో నిర్మించబడి ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కోసం ఒక్కసారైనా ఎందుకు ఢిల్లీ వెళ్ల లేదు? స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పారి శ్రామిక అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరణకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కార్మికులకు నెలా నెలా జీతాలు రాక అప్పులు చేసి బ్రతుకు తున్నారు. రైతులకు గత ఏడాది బకాయిలు నేటికీ చెల్లించ లెదు,బకాయిల కైన ప్రభుత్వం ఎందుకు ఆదుకోవడం లేదు? ఇక్కడ రైతులు,కార్మికులు సియం రమేష్ కు ఓట్లేసి గెలిపించ లేదా? స్థానిక ఎమ్మెల్యేలు ఇద్దరు దీన్ని పూర్తి సామర్థ్యంతో నడుపుతానని ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు.ఫ్యాక్టరీని నేటి దుస్థితి నుంచి బయట పడేయ టానికి అసెంబ్లీలో చర్చించి నిధులను ఎందుకు రాబట్టలేక పోతున్నారని.ప్రశ్నించారు? ఫ్యాక్టరీని మూసి వేస్తే దీన్ని ఎలా సొంతం చేసుకోవాలనే ఆలోచన ఇక్కడ ప్రజా ప్రతినిధులకు ఉన్నట్టు ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు! కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎం.పీ.ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని సహకార రంగంలో ఉండే ఏకైక ఫ్యాక్టరీని కాపాడడం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు ఈప్రాంత రైతాంగం కష్టార్జితం తో నిర్మించబడ్డ గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వాల నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేక కళ్ల ముందే పీక నులి మేస్తుంటే ఈ ప్రాంత ప్రజలంతా చూస్తూ ఊరు.కోరని తెలియ జేయాలి,ప్రభుత్వం ఇక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలకవర్గం తక్షణమే రైతులు,కార్మికుల బకాయిలు చెల్లంచేందుకు చర్యలు తీసుకోవాలి.తక్షణ సాయంగా రూ.35 కోట్లు, ఆధునీకరణకు రూ.350 కోట్లు అందించాలి. ఈప్రాంతంలో చెరకు పంటతో పచ్చగా పోలాలన్నీ సస్యశ్యామలంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు లేదంటే చెరుకు తోటలకు నిప్పు అంటించుకున్న రైతు హత్మహత్యలు చేసుకోవడం పెద్ద పనికాదని అటువంటి పరిస్థితులు రాక ముందే ప్రభుత్వ షుగర్ ప్యాక్టరిని ఆదుకోవాలని భకాయి వెంటనే చేల్లించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# “దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటర్”!!!?

## ‘పట్టుకుంటే వదిలేస్తా బుక్లెట్”లి!!!!?

అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటర్, వదిలేస్తా బుక్ లెట్, ఇదేదో కామెడీ కొటేషన్ అనుకుంటే పొరపాటే. విద్యాబుద్ధులు నేర్చి తమ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవలసిన భావి భారత పౌరులు ఓ పాఠశాల ఆవరణలో పదవ తరగతి పరీక్షా కేంద్రంలో ఈ విధంగా రాయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దమ్ముంటే పట్టుకోరా ఇన్విజిలేటర్, వదిలేస్తా బుక్ లేట్, “ నీయవ్వ తగ్గేదేలె”.. అంటూ ఒక పాఠశాల ఆవరణంలో విద్యార్థులు లిఖించిన అమూల్యమైన అక్షరాలు చూస్తుంటే సమాజం ఎటువైపు పయనిస్తుందో విద్యార్థుల తమ భవిష్యత్తును ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో అంతో చిక్కడం లేదు. తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారు బాటగా మలచాలని తల్లితండ్రులు కూలి నాలి చేసి అష్ట కష్టాలు పడి తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పాఠశాలలకు పంపిస్తుంటే వారు ఏ విధంగా తయారవుతున్నారో పై అక్షరాలను చూస్తుంటే అర్థమవుతుంది.పరీక్షలంటే భయపడకుండా ఇన్విజిలేటర్లకే సవాళ్లు విసిరేస్థాయికి విద్యార్థులు ఎదిగారంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ పిల్లలు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులపాటు ఉపాధ్యాయులు ఆశిస్తున్నా ఫలితం మాత్రం శూన్యం. విద్యార్థులు ఈ విధంగా నాశనమవడానికి కారణం తల్లిదండ్రులా? ఉపాధ్యాయులా? లేక ఇలాంటి చెత్త సినిమాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలదా? ఇది ఎవరి చేతకాని తనమో అంత చిక్కడం లేదు. విద్యాభివృద్ధికి కోట్లు వెచ్చిస్తున్నాము, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతున్నాము అంటూ ప్రకటనలు గుప్పించే ప్రజాప్రతినిధు నిర్లక్ష్యమా, లేక తల్లిదండ్రుల వైఫల్యమా, అన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఎటువంటివి చూస్తుంటే ప్రభుత్వం పాలకులు తల్లితండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందనడానికి నిదర్శనం ఇదే అనక తప్పదు.

